


# ఆర్ ఓ ఆర్ ముసాయిదా చట్టం పై బహిరంగ చర్చ

## జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

నల్గొండ జిల్లా బ్యూరో

శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో భూరికార్డుల క్రమబద్ధీకరణకై నూతన ప్రతిపాదిత ఆర్ ఓ ఆర్ ముసాయిదా చట్టం -2024 (రికార్డ్స్ ఆఫ్ రైట్స్) చట్టంపై సమావేశం ఏర్పాటు చేసి నూతన రెవిన్యూ చట్టంపై బహిరంగ చర్చ నిర్వహి స్తున్నట్లు జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి రైతు సంఘాలు, మేధావులు, విద్యావేత్తలు, ప్రజా ప్రతినిధులు, విశ్రాంత, ప్రస్తుత రెవిన్యూ అధికారులు, భూమి విషయాలపై పనిచేస్తున్న ఎన్‌జిఓలు, ఆసక్తి ఉన్న పౌరులు, హాజరై సూచనలు సలహాలు ఇవ్వాలని ఆయన కోరారు.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
శుక్రవారం 23, ఆగస్టు 2024 పేజీలు - 8

# స్థానిక సంస్థల్లో పారదర్శకమైన.... ఓటర్ల జాబితా...






### తప్పుల్లేని ఓటర్ల జాబితా రూపొందించేందుకు కసరత్తు...

### కొత్త ఓటర్ల నమోదుకు అవకాశం

### రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకారం, సమన్వయం

నల్గొండ జిల్లా బ్యూరో

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పారదర్శకమైన ఓటర్ల జాబితాలు ఏర్పాటు చేసే దిశగా జిల్లా స్థాయిలో రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమీక్షలు, కొత్త ఓటర్ల నమోదు కోసం 2007 జనవరి 1 కంటే ముందు జన్మించిన వారు కొత్త ఓటరుగా జాబితాలో పేర్లు నమోదు చేసుకోవచ్చు. అదేవిధంగా పాత ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులపై గ్రామీణ స్థాయిలో బిఎల్‌వోలు కార్యాచరణ చేపట్టారు. తప్పుల్లేని ఓటర్ల జాబితా రూపొందించడంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమన్వయంతో ముందుకొచ్చే లోకల్‌బాడీస్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని తప్పుల్లేని ఓటర్ల జాబితాను రూపొందించేందుకు సహకరించాలని ఇప్పటికే జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి సూచించిన విషయం తెలిసిందే. నల్గొండ జిల్లాలో ప్రస్తుతం 14,64,080 ఓట్లు ఉన్నాయి. అయితే గ్రామ పంచాయతీ ఎన్నికల వరకు (అక్టోబర్ 18) బిఎల్‌వోలు ఇంటింట సర్వే నిర్వహించి కొత్త ఓటర్ల పేర్లు నమోదు, మరణించిన లేదా స్థాన భ్రంశం చెందిన ఓటర్ల పేర్ల తొలగింపు, మార్పు చేర్పుల నమోదు చేయడం జరుగుతుంది. ఇదే సమయంలో ప్రతి పార్టీ నుండి ఒక బూత్ లెవర్ ఏజెంట్‌ను నియమించి బిఎల్‌వోలు ఇంటింటి సర్వే నిర్వహించి కొత్త ఓటర్ల పేర్ల నమోదు, మరణించిన, ఇతర గ్రామాలకు వెళ్లిన ఓటర్ల పేర్ల తొలగింపు, మార్పులు చేర్పులు నమోదు చేయనున్నారు. ఈ నేపథ్యంలో ప్రతి పార్టీ నుండి ఒక బూత్ లెవల్ ఏజెంట్‌ను నియమించి బిఎల్‌వోలు చేసే పనిని పర్యవేక్షణ చేస్తే ఓటర్ల జాబితాలో తప్పుల్లేకుండా రూపొందిస్తారు. బిఎల్‌వోలు జాబితాను కలెక్టర్‌కి సమర్పిస్తారు. ప్రస్తుతం నల్గొండ జిల్లాలో 844 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ప్రతి ఒక్క గ్రామ పంచాయతీకి బిఎల్‌వో ఇంటింటి సర్వే చేయనున్నట్లు తెలుస్తుంది. ఏవైనా సమస్యలు ఉంటే, ఒకటి కంటే ఎక్కువ ఓట్లు కలిగి ఉండడం, వేరు గ్రామాలకు వెళ్లిన వారి జాబితాను తొలగించకపోవడం, 2 కి.మీ కంటే ఎక్కువ దూరం పోలింగ్ కేంద్రం ఉండడం, ఏ ఇతర సమస్య ఉన్నా ప్రతిపాదనలు ఇవ్వాలని వాటి పరిష్కారానికి అధికారులు కృషి చేయనున్నారు. అధికారులు ప్రస్తుతం జాబితాలో ఉన్న తప్పు ఒప్పులను చూసి తగు సిఫారసులను చేయాల్సి ఉంటుంది. 1-1-2025 నాటికి 18 సంవత్సరాలు వయస్సు పూర్తవుతున్న వారు ఫారం-6 ద్వారా తమ పేరును ఎలక్టోరల్ రోల్ జాబితాలో నమోదుకు దరఖాస్తు చేసుకోవచ్చు. 1-1-2008 కంటే ముందు జన్మించిన వారు సైతం దరఖాస్తు చేసుకోవచ్చుని వారికి 1-1-2025 తర్వాత జాబితాలో చేర్పించేందుకు పరిగణించడం జరుగుతుంది. డ్రాఫ్ట్ ఎలక్టోరల్ రోల్ తేది 29-10-2024న ముద్రించి నవంబర్ 28 వరకు రూపొందించిన జాబితాపై ఫిర్యాదులు స్వీకరించడం జరుగుతుందని అధికారులు పేర్కొంటున్నారు. 2025 జనవరి 6 తర్వాత తుది ఎలక్టోరల్ రోల్ జాబితాను విడుదల చేయనున్నారు. నల్గొండ, మిర్యాలగూడ, నకిరేకల్, మునుగోడు, దేవరకొండ, నాగార్జునసాగర్ నియోజకవర్గాల్లో ఈ ఓటర్ల జాబితా నమోదు కార్యక్రమం తప్పు ఒప్పుల సవరణ వేగవంతంగా సాగుతుంది. కొత్త ఓటర్లు ప్రభుత్వం ప్రకటించిన తేది లోపు నమోదు చేసుకోవాలని అందుకు ప్రజాప్రతినిధులు సహకరించాలని అధికారులు కోరుతున్నారు.

# రెక్కలు తెగిన బాల్యానికి బాధ్యులెవరు...?



★ కేంద్ర రాష్ట్ర పథకాలు వీరి దరికి చేరవా!

★ నిర్బంధ విద్యాహక్కు చట్టం-2009కి వీరు అర్హులు కారా!!

★ బాలసధనం,చైల్డ్ కేర్ సెంటర్లు ఎక్కడ?

★ ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ ఎక్కడ??

భువనగిరి టౌన్, మేజర్‌న్యూస్ : అనాధలైన,తప్పిపోయిన 6నుంచి18 సంవత్సరాల లోపు పిల్లలను గుర్తించి వారిని వారి తల్లిదండ్రుల వద్దకు గాని లేదా బాలసదనంలో ఉంచి వారికి చదివించాలని సుప్రీం కోర్టు 2016లో రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు జారీ చేసినది.దీనికి అనుగుణంగా ప్రతి సంవత్సరం జనవరి 1వ తేది నుండి 31వ తేది వరకు "ఆపరేషన్ స్మైల్" పేరుతో జూలై 1వ తేది నుండి 31వ తేది వరకు "ఆపరేషన్ ముస్కాన్" పేరుతో ప్రత్యేక దాడులు నిర్వహించి పిల్లలను గుర్తించి బాలల సంరక్షణ కమీటికి అప్పజేప్పాలి.నేటీకి సరిగా 965 రోజుల క్రితం కుటుంబం పెద్ద దిక్కు కొల్పోవడంతో బతుకు దెరువు కోసం యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రానికి వీరు ఇద్దరు పిల్లలతో వచ్చారు.కాని వీరు పడుతున్న భాదను చూసిన ఒక సామాజిక కార్యకర్త 1098కి ఫోన్ చేసి ,వీరి పిల్లలకు చదువుతో పాటు తల్లికి ఉపాధిని చూపించాలని అధికారులను కోరారు. వారు వీరి వివరాలను రాసుకుని వదిలివేయడం జరిగినది.తినడానికి తిండి లేక ,చేసేటానికి పని లేక తిరిగి భిక్షాటనను ప్రారంబించారు.వీరు భువనగిరి బస్టాండ్‌లో బిక్షాటన చేసుకుంటు,కల్లు కంపౌండ్‌లో కల్లు తాగుతు, దుర్భర జీవితాలను జీవిస్తున్నారు. వీరిని గుర్తించకపోవడం విడ్డూరం అని ప్రజా సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. బాల్యం ఎంతో ముక్యం, విలువైనది. వారిని కాపాడుకోవలసిన భాధ్యత మన పైన, ప్రభుత్వాలపైన ఉన్నది. ఇట్టి పిల్లలను గుర్తించి,వారికి విధ్యాబుద్దులు నేర్పించాలని, తల్లి ఆనారోగ్యంతో భాద పడుతున్నదని,ఆమేకు మేరుగైన చికిత్సను అందించాలని సామాజిక కార్యకర్తలు కోరుకుటంన్నారు.

**పిల్లలను రక్షించండి లేకుంటే**

**సంఘ విద్రోహ శక్తులుగా మారే ప్రమాదం కలదు-కొడారి**

ఈ సందర్బంగా సామాజిక కార్యకర్త కొడారి వెంకటేశ్ మాటలాడుతు గత రెండు సంవత్సరాలుగా వీరు భువనగిరి బస్టాండ్‌లో బిక్షాటన చేస్తూ జీవిస్తున్నారని, వీరి కుటుంబం భువనగిరి జిల్లా చౌటుప్పల్ డివిజన్ దామెర ప్రాంతానికి చెందిన వారని,తల్లి హసీనా(30)పిల్లలు రషీద్(11), హైమ్మద్(9) వీరు ఇప్పటికే మద్యానికి అలవాటు పడినారని,వీరిని ఇలాగుననే వదిలేస్తే సంఘ విద్రోహ శక్తులుగా మారే అవకాశం కలదని అన్నారు. పభుత్వం వెంటనే స్పందించి వీరికి మంచి జీవితం ఇవ్వాలని కోరారు.

### ఉదయ సముద్రం రిజర్వాయర్ కింది

# ఆయకట్టు రైతులందరికి సాగునీరు అందిస్తాం

### జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో

ఉదయ సముద్రం రిజర్వాయర్ కింది ఉన్న ఆయకట్టు రైతులందరికి త్వరలోనే సాగునీరు అందిస్తామని, రైతులెవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని నల్గొండ జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం ఆయన ఉదయ సముద్రం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు సాగునీరు వచ్చే ఇన్‌ఫాల్ రెగ్యులేటర్‌ను, నీరు బయటికి వెళ్లే ఔట్‌ఫాల్ రెగ్యులేటర్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కంపల్లి రిజర్వాయర్ హైలెవల్ కెనాల్ ద్వారా ఉదయ సముద్రంలోకి నీరు వస్తుండగా ఉదయ సముద్రం నుండి డి-39, డి-40 ద్వారా ఆయకట్టు భూములకు కెనాల్ ద్వారా నీరు వెళ్లటాన్ని కలెక్టర్ పరిశీలించారు. డి-39 కింది 10 వేల ఎకరాలు, డి-40 కింద 27 వేల ఎకరాలకు సాగు అవుతుం డగా, నీటిమట్టం పెరిగిన తర్వాత కింది భాగంగా ఉన్న అన్ని చెరువులను, కుంటలను నింపాలని ఇంజనీరింగ్ అధికారులు ఆదేశించారు. నాగార్జునాసాగర్ ప్రాజెక్ట్‌లో సరిపోయేంత నీరు ఉన్నందున రైతులెవరు తొందరపడి సాగునీటిని మళ్లించవద్దని కోరారు. హైలెవల్ కెనాల్ కింది మూసి రివల్ కింది భాగంలో ఉన్న డి-55 వరకు నీరు అందించే ప్రయత్నాన్ని చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఉదయ సముద్రం కింద ఉన్న ఆయకట్టు రైతులు అందరికి సాగునీరు వస్తుందని అందువల్ల ఎవరు ఆందోళన చెందవద్దని, తొందరపడి నీటిని మళ్లించుకోవద్దని ఆయన పునరుద్ఘాటించారు. జిల్లా కలెక్టర్ వెంట ఈఈలు జి. శ్రీనివాస్ రెడ్డి, సురేందర్ రావు, డిఈ ఆనందరావు, ఏఈలు లస్కర్లు, వర్క్ ఇన్స్పెక్టర్లు, తదితరులు ఉన్నారు.

సూర్య



# మునుగోడు సహాయక వ్యవసాయ సంచాలకులు(ఏడిఏ)గా బి.వేణుగోపాల్



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు సహాయ వ్యవసాయ సంచాలకులుగా బి.వేణుగోపాల్ నియమితులయ్యారు. గురువారం ఆయన సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ సాధారణ బదిలీలలో భాగం గా నేను సూర్యాపేట వ్యవసాయ శాఖ డిఏఓ కార్యాలయం నుండి మునుగోడుకు ఏడిఏగా వస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం మునుగోడు ఏడిఏగా పనిచేస్తున్న ఏ.ఎల్లయ్య కోదాడకు బదిలీ అయినట్లు తెలిపారు. మునుగోడు ఏడీఏగా శుక్రవారం పదవి బాధ్యతలను స్వీకరిస్తునట్లు తెలిపారు.

# గ్రామీణ కృషి అనుభవం ఎంతో ముఖ్యం



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : వ్యవసాయ డిగ్రీ విద్యార్థులకు గ్రామీణ కృషి అనుభవం అవసరమని గడ్డిపల్లి కెవికె ప్రోగ్రాం అసిస్టెంట్, రావే ఇంచార్జ్ ఎ.నరేష్ అన్నారు. మండల పరిధిలోని అనాజీపురం గ్రామంలో లయోలా అకాడమీ సికింద్రాబాద్‌కి చెందిన బియస్సి వ్యవసాయ డిగ్రీ కోర్సు విద్యార్థినిలు గురువారం నిర్వహించిన గ్రామీణ అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణ ద్వారా అధ్యయనం చేసినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ విద్యార్థినిలు గ్రామస్తులతో సంభాషించి వారి సమస్యలను గురించి తెలుసుకొని వాటి పరిష్కరించడానికి గ్రామపటం, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, వెన్ చిత్రాలు, పైచార్ట్, చిత్రాల రూపంలో ప్రదర్శించి గ్రామీణ రైతులకు అవగాహన కల్పించినట్లు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రామం యొక్క వనరులను గ్రామ పటం ద్వారా చిత్రీకరించి, గ్రామంలోని రైతుల వర్గీకరణ, జనాభా భౌగోళికప్రాంతం ,నీటి వనరులు, వ్యవసాయ దిగుబడులు, చీడ పీడల నివారణకు ఆచరిస్తున్న మొదలగు విధానాల అంశాలపై, పై-చార్ట్ లో చిత్రీకరించి రైతులకు అవగాహనా కల్పించారు. అదేవిధంగా రైతులు ఎక్కువగా ఒకే పంట పండిస్తున్నారని దాని ద్వారా భూసారం తగ్గి, పంట చీడపీడలు ఎక్కువగా పెరిగి దిగుబడులు తగ్గుతున్నాయని తెలుపుతూ పంట మార్పిడి విధానాన్ని పాటించి దిగుబడులను పొందవచ్చు అన్నారు. రైతులకు సిఫార చేసిన మోతాదుల ఎరువుల యాజమాన్యం గురించి, కెవికె గడ్డిపల్లి వారు రైతుల కోసం చేపడుతున్న కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మురళి, రైతులు సైదిరెడ్డి, నాగిరెడ్డి దామోదర్, బహదూర్ రెడ్డి, కేశవ్, జానకిరాములు, మహేందర్,17 మంది రైతులు, వ్యవసాయ డిగ్రీ విద్యార్థినిలు లిఖిత, శ్రీజ, అశ్రుత, శ్రావణి, లక్ష్మీ, హరణి, అఖిల, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్న అధికారులు

## గోలి సైదులు

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : విద్యార్థుల భవిష్యత్తుతోటి ఆడుకుంటున్న సోషల్ వెల్ఫేర్ కార్యాలయం అధికారులు. బెస్ట్ అవైలబుల్ పథకం కింద డ్రాప్ అవుట్ విద్యార్థులను ఎందుకు ఇంతవరకు లిస్ట్‌అవ్ట్ చేయలేదు. 15 రోజులకే డ్రాప్ అవుట్ అయిన విద్యార్థులను ప్లేసులో వేరే వెయిటింగ్ లిస్టులో ఉన్న విద్యార్థులను పుల్ఫించేయాలి అయినా గాని మూడు నెలలు కావస్తుంది. ఎవరి స్వలాభాల కోసం ఇంతవరకు ఆపడం జరుగుతుంది.

# అభివృద్ధికి నిరంతర కృషి వలులు ఉత్తమ్, పద్మావతి రెడ్డిలు

## కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాలకు 11కోట్లతో 28 జిపి భవనాలు, 45 అంగన్వాడి భవనాలు మంజూరు

## ఎంజిఎన్‌ఆర్‌జిఎస్ నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్



కోదాడ, మేజర్‌న్యూస్ : అభివృద్ధి కోసం నిత్య కృషివ లుగా కష్టపడుతున్న మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు రెండు నియోజకవర్గాలకు 8 నెలల్లోనే 800 కోట్లపైగా అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించారు. దాహం తీరనిది అనే సామె తకు దీటుగా ఎంత చేసిన అభివృద్ధి కోసం పరితపిస్తున్న కృషివలు ఉత్తం పద్మావతి రెడ్డిలు ఇటీవలే రోడ్లకు, లిఫ్టలకు వందల కోట్లు మంజూరు చేయించి పనులు శరవేగంగా జరిపిస్తున్న విషయం తెలిసిందే. కాగా తాజాగా రెండు నియోజకవర్గాల్లో 11 కోట్లతో 28 గ్రామపంచాయతీ భవనాలకు 45 అంగన్వాడి భవనాలకు నిధులు మంజూరు చేయించారు. ఇందుకు సంబంధించి జిల్లా కలెక్టర్ తేజ నందాలాల్ పవర్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. నిధులు మంజూరైన వాటిలో హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 11 గ్రామపంచాయతీ భవనాలు, కోదాడ నియోజకవర్గంలో 17 గ్రామపంచాయతీ భవనాలు, హుజూర్ నగర్ నియోజకవర్గంలో 11 అంగన్వాడీ భవనాలు, కోదాడ నియోజకవర్గంలో 34 అంగన్వాడి భవనాలు మంజూరయ్యాయి. ఒక్కో గ్రామపంచాయతీ భవనం నిర్మాణానికి రూ 20లక్షలు, అంగన్వాడి భవన నిర్మాణానికి 12 లక్షలు చొప్పున నిధులు కేటాయించారు.

***గ్రామపంచాయతీ భవనాలు మంజూరైన గ్రామాల వివరాలు***

హుజూర్ నగర్ నియోజకవర్గంలో చింతలపాలెం మండలంలో రేబల్లె, గరిడేపల్లి మండలంలో వెంకట్రాంపురం, హుజూర్ నగర్ మండలంలో గోపాలపురం, కరక్కాయల గూడెం, మఠంపల్లి మండలంలో బీల్యానాయక్ తండా, చెన్నాయిపాలెం, రఘునాధపాలెం, సుల్తాన్ పూర్ తండా, మేళ్లచెరువు మండలంలో కప్పల కుంట తండా, పాలకవీడు మండలంలో రాఘవాపురం చెరువు తండా లకు నూతన గ్రామపంచాయతీ భవనాలు మంజూరయ్యాయి.

***కోదాడ నియోజకవర్గంలో***

అనంతగిరి మండలంలో కొత్తగూడెం, పాలారం తండా, పాలారం, పాత గోల్ తండా, వసంతాపురం, వాయిల సింగారం, చిలుకూరు మండలంలో ఆర్లె గూడెం, పోలేనిగూడెం, రామాపురం, కోదాడ మండలంలో గుడిబండ, కాపుగల్లు, రెడ్ల కుంట, తొగర్రాయి, మంగలి తండా, మోతె మండలంలో నేరేడువాయి, నామవరం, నడిగూడెం మండలంలో నడిగూడెంలకు నూతన గ్రామపంచాయతీ భవనాలు మంజూరయ్యాయి.

***అంగన్వాడి భవనాలు మంజూరైన సెంటర్ల వివరాలు***

***హుజూర్‌నగర్ నియోజకవర్గంలో***

చింతలపాలెం మండలంలో అడ్లూరు, దొండపాడు గుడిమల్కాపురం, గరిడేపల్లి మండలంలో కాల్వపల్లి, హుజూర్‌నగర్ మండలంలో మాచారం, బూరుగడ్డ, కరక్కాయలగూడెం, నేరేడుచర్ల మండలంలో నేరేడుచర్ల, పాలకవీడు మండలంలో జాన్ పహాడ్, మహంకాళి గూడెం మఠంపల్లి మండలంలో బక్క మంతుల గూడెం అంగన్వాడి సెంటర్లకు నూతన భవనాలు మంజూరయ్యాయి.

***కోదాడ నియోజకవర్గంలో***

అనంతగిరి మండలంలో అమీనాబాద్, అనంతగిరి, బొజ్జ గూడెం తండా, పాలారం తండా, పాలారం, పాత గోల్ తండా, శాంతినగర్, వాయిల సింగారం,కొత్తగూడెం, చిలుకూరు మండలంలో ఆర్లెగూడెం1వ సెంటర్, ఆర్లెగూడెం 2 వసెంటర్, చిలుకూరు 5 వ సెంటర్, కొండాపురం 1వ సెంటర్, రామాపురం 1వ సెంటర్, రామాపురం 2వ సెంటర్, రామచంద్ర నగర్ 1వ సెంటర్, కోదాడ మండలంలో గణపవరం, కాపుగల్లు 1వ సెంటర్, కాపుగల్లు 2వ సెంటర్, కూచిపూడి, మోతె మండలంలో హుస్సేనాబాద్ 1వ సెంటర్, మోతె 2వ సెంటర్, నామవరం 2వ సెంటర్, ఉర్లుగొండ 2వ సెంటర్, మునగాల మండలంలో నేలమర్రి 2వ సెంటర్, మిట్టగూడం, నడిగూడెం మండలం లో నడిగూడెం 1వ సెంటర్, నడిగూడెం 2వ సెంటర్, నడిగూడెం 3వ సెంటర్, కాగిత రామచంద్రపురం, బృందావనపురం, తెల్లబెల్లి, రత్నవరం, సిరిపురం సెంటర్లకు భవనాలు మంజూరయ్యాయి.

# ఐ.టీ.టవర్ 80కోట్లతో నిర్మించి నిరోధ్య గులను మోసం చేశారు

## నల్లగొండ పార్లమెంట్ కో కన్వీనర్ పిల్లి రామరాజు యాదవ్




నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండలో సంవత్సరం కాలం క్రితం 80 కోట్ల రూపాయలతో ఐటి టవర్ ను నిర్మించి ఇంత వరకు నల్లగొండ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించటంలో నిర్లక్ష్యం చేస్తున్న వైఖరిని ఖండిస్తూ బిజెపి నాయకులుఐటి టవర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా బిజెపి నల్లగొండ పార్లమెంటు కో కన్వీనర్ పిల్లి రామరాజు యాదవ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం సంవత్సరం కాలం క్రితం నల్లగొండలో ఐటి టవర్ ను 80 కోట్లతో రూపాయలతో ఏర్పాటు చేసి 100 కంపెనీలతో మాట్లాడి నల్లగొండకు మూడు వేల ఉద్యోగలు భర్తీ చేస్తున్నాము అని జాబ్ మేళా పెట్టి నిరుద్యోగులను నిరాశపరిచారు అన్నారు. ప్రస్తుతం 8 కంపెనీల పేరు మీద 40 నుండి 50 మంది మాత్రమే ఐటి టవర్ లో పనిచేస్తున్నారు అని అన్నారు. రాష్టంలో గల అన్ని ఐటి హాబ్‌లలో ఇదే పరిస్థితి నెలకొంది అన్నారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గెలిచి 10 నెలలు కావస్తున్నా ఒక్కసారైనా ఐటి టవర్‌ను సందర్శించిన పాపాన పోలేదు అని అన్నారు. ఎంత సేపున హైదరాబాద్ నుండి నల్లగొండ, నల్లగొండ నుండి హైదరాబాద్‌కి నెలకు ఒకసారి లేదా రెండు సార్లు సుడిగాలి పర్యటన చేయడం తప్పు మరొకటి లేదన్నారు. 6 గ్యారెంటీలు 420 మోస పూరితమైన హామీలతో అధికారలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగా యువతను సబ్బందా వర్గాలను విస్మరించిందిఅన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెంటనే ఐటి టవర్‌ను సందర్శించి నల్లగొండ నియోజకవర్గం నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అన్నారు. లేని పక్షాన స్థానిక ఎన్నికలలో నిరుద్యోగులే తగ్గిన బుద్ధి చెప్తారు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్ గౌడ్ పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్ ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు పోతెపాక సాంబయ్య, మండల వెంకన్న జిల్లా కార్యదర్శి కంచర్ల విద్యాసాగర్ రెడ్డి, గడ్డం మహేష్, యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు వంగూరి రాఖి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పెరిక ముని కుమార్, బీపంగి జగ్జీవన్, అసెంబ్లీ కన్వీనర్ భూపాల్ రెడ్డి, కౌన్సిలర్స్ బొజ్జ నాగరాజు, గుర్రం వెంకటేశ్వర్లు, దాసరి సాయి, పట్టణ ప్రధాన కార్యదర్శిలు పగడి మహేష్, బద్దం నగేష్, దాసరి ఈశ్వర్, ఆవుల మధు, లకడపురం వెంకన్న, నలగొండ మండల ఉపాధ్యక్షులు బుచ్చల నాగరాజు గౌడ్, దీపంగి చంటి కొమ్మనబోయిన సత్యనారాయణ, గణేష్, వెంకటేష్, నిఖిల్ పాల్గొన్నారు.

# సెంట్రలైజ్ కిచెన్ విధానం రద్దు చేయాలి

## - ఎండి ఇమ్రాన్

భువనగిరి మేజర్‌న్యూస్ః సెఎంట్రలైజ్ విధానంను రద్దు చేసి హరే రామా హరే కృష్ణ అనే స్వచ్ఛంద సంస్ద కు మధ్యాహ్న బోజనపధకంను ఇవ్వరాదు అని ఏఐటీయూసీ జిల్లా ప్రదాన కార్యదర్శి ఎండి ఇమ్రాన్ అన్నారు.ఈ సందర్బంగా డిఇవో కార్యలయంలోని సూపర్టిండెంట్ వెంకటరమణకు మధ్యాహ్న భోజన వంట కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతు వినతి పత్రంను ఇచ్చారు.అనంతరం మాటలాడుతు విద్యార్ది తరగతితో సంబందం లేకుండ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు రూ॥25 గా పెంచాలని,గత 23 సంవత్సరాలుగా పని చేస్తున్న కార్మికులను వివిధ కారణాలతో తొలగించకుండ ప్రత్యేక జీవోను విడుదల చేయాలని డిమాండ్ చేసారు.వంట కార్మికులకు గౌరవ వేతనంగా రూ॥10వేలు ఇవ్వాలని ,హరే రామా హరే కృష్ణ వారికి ఇవ్వవద్దు అని



# ట్రాన్స్‌ఫార్మర్‌లు ఎత్తుకెళ్లిన దుండగులు





అడవిదేవులపల్లి, మేజర్‌న్యూస్ ః అడవిదేవులపల్లి మండలం బంగారికుంట తండ గ్రామపంచాయతీలో కరంటోతు బంగారు నాయక్ పొలంలో తెల్లవారు జామున 2ః00 గంటల సమయంలో గుర్తుతెలియని దుండగులు రెండు ట్రాన్స్‌ఫార్మర్‌లు ఎత్తుకెళ్లారని వాపోయారు. బంగారు నాయక్ మాట్లాడుతూ ఈ ట్రాన్స్‌ఫార్మర్‌లని నమ్ముకొని ఇరవై మంది రైతులు పంట పొలాలు సాగుచేస్తున్నారు అని వాపోయారు. వెంటనే అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు.

# బస్సు సెల్టర్‌లో వ్యక్తి మృతి

## దర్యాప్తు చేస్తున్న చింతపల్లి పోలీసులు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం పోలేపల్లి రాంనగర్ గ్రామ శివారులో ఉన్న బస్సు షెల్టర్లులో గుర్తు తెలియని ఒక మగ వ్యక్తి సుమారు 65 నుంచి 70 సంవత్సరాలు గల వ్యక్తి గత పది రోజుల నుంచి బిక్షాటన చేస్తూ బస్సు సెంటర్‌లో నివసిస్తున్నాడు.. రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించినట్లు తెలిపారు. పోలేపల్లి రాంనగర్ గ్రామపంచాయతీ కార్యదర్శి గుర్రం ప్రదీప్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చింతపల్లి ఎస్సై బి. యాదయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మరణించిన వ్యక్తి గురించి ఏమైనా వివరాలు తెలిసినా యెడల చింతపల్లి పోలీసు వారికి తెలియజేయవలసిందిగా కోరారు.

# భువనగిరి వైద్య కళాశాల ఆసుపత్రిని సందర్శించిన ప్రపంచ బ్యాంక్ బృందం



భువనగిరికలెక్టరేట్ మేజర్‌న్యూస్ఃయాదాద్రిభువనగిరి జిల్లాను సందర్శించిన గ్లోబల్ ప్రాక్టీస్ ఫర్ హెల్త్,న్యూట్రిషన్ మరియు పాపులేషన్,సౌత్ ఏసియా బృందం.గురువారం ఈ బృందం భువనగిరి జిల్లా కేంద్రంలోని భువనగిరి వైద్య కళాశాల ఆసుపత్రిని ,తెలంగాణ డయాగ్నోటిక్ సెంటర్,భువనగిరి మరియు అనంతారం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ను సందర్శించినారు.గ్లోబల్ ప్రాక్టీస్ ఫర్ హెల్త్,న్యూట్రిషన్ మరియు పాపులేషన్,జౌత్ ఏసియా ప్రతినిధుల బృందం అపర్ణ సోమనాథన్ ప్రాక్టీస్ మేనేజర్ అజయ్ టాండన్,లీడ్ హెల్త్ ఎకనామిస్ట్,అమిత్ నాగరాజ్,సీనియర్ హెల్త్ స్పెషలిస్ట్ లక్ష్మి శ్రీపాద,టెక్నికల్ కన్సల్టెంట్ వారు జిల్లా ప్రదాన ఆసుపత్రి మరియు తెలంగాణ డయాగ్నోటిక్ సెంటర్‌లోని ఉన్న సౌకర్యాలు ,పరికరాలు,రోగులకు అందుతున్న సేవలు ,అందులో సిబ్బంది అందిస్తున్న సేవలు మరియు రిజిస్టర్‌లను తనిఖీ చేసారు.తెలంగాణ డయాగ్నోస్టిక్ హబ్‌లో అందిస్తున్న రక్త పరిక్షల వివరాలు రక్త నమూనాలు జిల్లాలోని వివిధ ఆసుపత్రుల నుండి తెలంగాణ డయాగ్నోస్టిక్ హబ్‌కు చేరే రవాణా సౌకర్యాలు పరిశీలించారు.రక్త పరీక్షలు చేసే యంత్రాలను పరిశీలించి ,రక్త పరిక్షల రిపోర్ట్ రోగులకు చేరే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు.భువనగిరి వైద్య కళాశాల ఆసుపత్రిలో అందుతున్న మెరుగైన వైద్య సేవలను గురించి అక్కడ ఉన్న రోగులను అడిగి తెలుసుకున్నారు.మేరేగైన వైద్య సేవలు అందించడం కోసం తగిన సూచనలు ఇచ్చారు.రోగులకు అవసరమైన సామాగ్రిని పరిశీలించారు.

## కాంగ్రెస్, బిఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తల పరస్పర దాడిలో

# కార్యకర్తలకు స్వల్ప గాయాలు

## త్వరితగతిన స్పందించి పరిస్థితిని అదుపు చేసిన పోలీసులు



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : బిఆర్‌ఎస్ పార్టీ తలపెట్టిన రైతు రుణమాఫీ అందరికీ జరగాలి అనే నిరసన కార్యక్రమంలో భాగంగా గురువారం తిరుమలగిరి మండల కేంద్రం, పట్టణ చౌరస్తా వద్ద బిఆర్‌ఎస్ కార్యకర్తలు నిరసన కార్యక్రమం చేపట్టారు. అదేసమయంలో కాంగ్రెస్ పార్టీకి, ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి అనుకూలంగా నినాదాలు చేస్తూ చౌరస్తా వద్దకు కాంగ్రెస్ కార్యకర్తలు చేరుకున్నారు. ఇదే సమయంలో ఇరు పార్టీల కార్యకర్తలకు తోపులాట జరిగి ఒకరిపై ఒకరు కోడిగుడ్లు, రాళ్లూరువ్వుకోవడంతో ఇరువు పార్టీల కార్యకర్తలకు చిన్న పాటి స్వల్ప గాయాలు అయ్యాయి. అక్కడే విధులు నిర్వర్తిస్తున్న పోలీసు సిబ్బంది అప్రమత్తమై వేగంగా స్పందించి ఇరుపార్టీల కార్యకర్తలను చెదరగొట్టి పరిస్థితిని అదుపు చేశారు. ఈ ఘటనకు సంబంధించి ఇరు పార్టీల కార్యకర్తల ఫిర్యాదుల మేరకు కేసులు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఇతరులను రెచ్చగొట్టడం నేరము, ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడం, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఇలాంటి చట్టఉల్లంఘన చర్యలకు పాల్పడితే సంఘవిదద్రోహక వ్యక్తులుగా కేసులు నమోదు చేయడం జరుగుతుందని పోలీసులు హెచ్చరించారు.

# రైతులందరికి రుణమాఫీ చేయాలి

## కంచర్ల భూపాల్ రెడ్డి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్గొండ గడియారం సెంటర్లో బిఆర్‌ఎస్ పార్టీ పిలుపుమేరకు రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలని ఏఎమ్మార్పీ డిస్ట్రిబ్యూటరీ కాలువలకు వెంటనే నీటిని విడుదల చేయాలని కోరుతూ నల్గొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి నాయకత్వంలో నల్లగొండ నియోజకవర్గం చెందిన రైతులు, బిఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా కంచర్ల మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులను తీవ్రంగా మోసం చేసిందని తాము అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల రుణమాఫీ అందరికీ చేస్తామని ఓట్లు వేయించుకొని గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పిందని, యాదగిరి లక్ష్మీనరసింహస్వామి మీద ప్రమాణం చేసిన రేవంత్ రెడ్డి ఆగస్టు 15 లోగా సగం మంది కూడా రుణమాఫీ చేయకుండా రైతన్నతో చెలగాట మాడుతున్నాడని రైతులందరూ ఈ విషయాన్ని గ్రహించుకొని ప్రభుత్వం మీద తిరగబడాలని కోరారు. తిరుమలగిరిలో రైతుల కోసం ధర్నా చేస్తున్న తమ పార్టీ నేతల శిబిరం పై కాంగ్రెస్ పార్టీ గుండాలు దాడి చేయడం హేయమైన చర్య అని తీవ్రంగా ఖండించారు. అదేవిధంగా ఎమ్మార్పీ కాలులకు వెంటనే నీటిని విడుదల చేసి నల్గొండ నియోజకవర్గం రైతుల పంటలను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శాసన మండలి సభ్యులు ఎంసీ కోటిరెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం రైతులందరికీ ఎటువంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని వానాకాలం రైతు భరోసా ఎకరాకు 7500 రూ. చొప్పున వెంటనే విడుదల చేయాలనీ డిమాండ్ చేసారు. రైతులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్న ఈ ధర్నాలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి నిరంజన్ వలి.. పార్టీ రాష్ట్ర నాయకులు చీరా పంకజ యాదవ్, కటికం సత్తయ్య గౌడ్, మాలే శరణ్య రెడ్డి, బక్క పిచ్చయ్య, నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్,కనగల్ మాజీ ఎంపీపీ కరీం పాషా తిప్పర్తి మాజీ జెడ్పిటిసి తండు సైదులు గౌడ్, నారాబోయిన బిక్షం, కంచనపల్లి రవీందర్రావు, గాదె రామ్ రెడ్డి ఎడవల్లి సింగిల్ విండో చైర్మన్ ధోటి శ్రీనివాస్, పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, నల్గొండ కనగల్ తిప్పర్తి మండల పార్టీ అధ్యక్షులు దేప వెంకట్ రెడ్డి అయితగోని యాదయ్య పల్ రెడ్డి రవీందర్ రెడ్డి కౌన్సిలర్ మారగొని గణేష్, కో ఆప్షన్ సభ్యులు కొండూరు సత్యనారాయణ, జమాల్ ఖాద్రి యుగంధర్ రెడ్డి, దండంపెల్లి సత్తయ్య, సుంకి రెడ్డి వెంకట్ రెడ్డి ఊట్కూరు సందీప్ రెడ్డి, మెండు మణిపాల్ రెడ్డి, పొగాకు గట్టయ్య, కడారి కృష్ణయ్య, శ్రీనాథ్, జి జంగయ్య,నారగోని నర్సింహా, బొజ్జ వెంకన్న, పేర్ల అశోక్, కందుల లక్ష్మయ్య, బద్దుల శంకర్, వనపర్తి నాగేశ్వరరావు, కకూరి వీరాచారి, తిప్పర్తి మహిళా అధ్యక్షురాలు కొండ్రస్వరూప, పట్టణ మహిళా కార్యదర్శి గాలి రాధిక,కంకణాల వెంకటరెడ్డి పెరిక యాదయ్య, బొజ్జ సైదులు, కుందూరు ప్రవీణ్ రెడ్డి, వజ్జ శ్రీనివాస్, షబ్బీర్, వొవైజ్ షా, సింగిరికొండ శివకుమార్, వీరమల్ల భాస్కర్, తగుళ్ల శ్రీను, బొల్లెద్దు వెంకన్న పలువురు మాజీ ఎంపీటీసీలు సర్పంచులు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికులకు ఉపాధి కల్పించాలి

## గంజి మురళిదర్



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : వస్త్రాలు అమ్ముడుపోక చేనేత కార్మికులకు పని లేక అప్పుల పాలై జరుగుతున్న ఆత్మహత్యలను నివారించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ డిమాండ్ చేశారు. గురువారం దొడ్డి కొమరయ్య భవన్లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ చండూర్‌లో ఉపాధి కోల్పోయి అప్పుల పాలై ఆత్మహత్య చేసుకున్న పులిపాటి అంజయ్య కుటుంబానికి 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాల వలన రాష్ట్రంలో చేనేత కార్మికులు నేసిన బట్టలకు మార్కెట్ లేక తద్వారా కార్మికులకు ఉపాధి కోల్పోయి అప్పుల పాలై కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సుమారు పదిమంది ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. ఆత్మహత్యల నివారణ కోసం చేనేత కార్మికులను ఆదుకోవడం కోసం పేరుకపోయిన వస్త్రాల నిలువలను కొనుగోలు చేయాలని చేనేత భీమా వయసుతో సంబంధం లేకుండా అందరికీ వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. చేనేత మిత్ర, త్రిఫ్ట్ పండు, చేనేత బీమా గత ప్రభుత్వం ఆపివేసిందని దాన్ని కొనసాగించాలని కోరుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆరుసార్లు చేనేత జోలి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని కమీషనర్ శైలజ రామయ్యర్ వివిధ అధికారులను కలిసి వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని అధికారులు మంత్రులు చేనేత సంఘాలతో చర్చలు జరిపి నిధులు కేటాయించి గత పథకాలు కొనసాగిస్తామని హామీ ఇచ్చి అమలు చేయడం లేదని అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా చేనేత కార్మికుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి చేనేత కార్మికుల వృత్తి రక్షణ కార్మికుల సంక్షేమం ఉపాధి అవకాశాల పెంపు కోసం కృషి చేయాలని లేనియెడల తెలంగాణ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో తెలంగాణ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, తెలంగాణ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కందగట్ల గణేష్, గంజి నాగరాజు, కర్నాటి శ్రీరంగం, చండూరు పట్టణ అధ్యక్షులు తిరందాస్ శ్రీను తదితరులు పాల్గొన్నారు

# గంజాయి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## - ఎంపిడిఓ కె.పూజ

## - మండల మహిళా సమైక్య ఆధ్వర్యంలో గంజాయి నిర్మూలనకు అవగాహన ర్యాలీ



మునుగోడు, మేజర్‌న్యూస్ : గంజాయి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అని ఎంపిడిఓ కె.పూజ అన్నారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆదేశాల ప్రకారం గురువారం మండల కేంద్రంలోని మండల మహిళ సమాఖ్య అద్వర్యంలో నిర్వహించిన అవగాహన ర్యాలీలో పాల్గొని ఆమె మాట్లాడారు. మహిళ సంఘాల సభ్యులు గ్రామ స్థాయిలో గంజాయి నిర్మూలనకు కృషి చేస్తూ డ్రగ్స్ గంజాయి పై సమాచారం ఇవ్వాలని పిలుపునిచ్చారు. సమాజంలో గంజాయిని మహమ్మారి పట్ల యువత ఆకర్షితులై పక్కదారి పడుతున్నారన్నారు. అనంతరం మండల సమాఖ్య సమావేశంలో పాల్గొని డ్రగ్స్, గంజాయి వాడకం వలన కలిగే అనర్థాల గురించి మహిళా సమాఖ్య సభ్యులకు వివరించినారు. తల్లిదండ్రులు తమ పిల్లల వ్యవహరిస్తున్న విధానాలు, స్నేహితుల మధ్య సంబంధాలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం దాసరి మైసేశ్వరరావు, ఎంపిఓ స్వరూప రాణి, ఏపీవో కోగూరు శ్రీనయ్య, మండల సమైక్య అధ్యక్షురాలు రుక్మిణి, సీసీలు శ్రీనువాస్, శంకర్, ఎంఎస్ అకౌంటెంట్ రాణి, కంప్యూటర్ ఆపరేటర్ దుర్గ మునుగోడు మండల వివోఏలు పాల్గొన్నారు.

# సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

## దండేంపల్లి సత్తయ్య

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : పవర్ లూమ్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని తెలంగాణ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నల్గొండ పట్టణంలోని పద్మనగర్ పద్మశాలి ఫంక్షన్ హాల్ లో తెలంగాణ పవర్లు వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం పద్మనగర్ ఏరియా అధ్యక్షులు గంజి నాగరాజు అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ జీవనోపాధి కోసం గత 30 సంవత్సరాల క్రితం నల్లగొండ పట్టణానికి వలస వచ్చి అద్దె ఇండ్లలో నివాసం ఉంటూ పవర్ లూమ్ కార్మికులుగా జీవనోపాధి పొందుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పవర్ లూమ్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా, గుర్తింపు కార్డులు, 50 సంవత్సరాలు నిండిన కార్మికులకు నెలకు 6000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లు లేని కార్మికుల కోసం భూమి కొనుగోలు చేసి 120 గజాల స్థలం ఇస్తు ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణానికి ఐదు లక్షల ఆర్థిక సహాయం చేనేత జౌళి శాఖ ద్వారా ప్రత్యేక కోటా నిర్ణయించి ఇవ్వాలని కోరారు. అర్హత కలిగిన కార్మికులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పెండెం రాములు, జిల్లా ప్రచార కార్యదర్శి పసునూరి యోగానందం, పద్మనగర్ ఏరియా కార్యదర్శి సూరపల్లి భద్రయ్య, ఇండస్ట్రియల్ ఏరియా కార్యదర్శి దేవులపల్లి గిరిబాబు ,కోశాధికారి సైదులు పాల్గొన్నారు.



# చివరి రైతుకు రుణమాఫీ జరిగే వరకు పోరాటం

## రైతులకు అండగా బీఆర్ఎస్ ఉద్యమిస్తుంది

## మాజీ మంత్రి హరీష్ రావు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో చివరి రైతు వరకు రుణమాఫీ జరిగే వరకు ఉద్యమిస్తామని రైతులకు అండగా బి ఆర్ఎస్ పార్టీ నిలబడుతుందని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. గురువారం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవుళ్ళపై ఒట్టు వేసి సకాలంలో పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయలేదని అందువల్ల ఎలాంటి కీడు జరగకూడదని సంకల్పం చేసి స్వామివారిని ప్రత్యేక పూజలు చేసి వేడుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేకపోయిందని అన్నారు. పూర్తి స్థాయిలో ఆగస్టు 15 వరకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారని కానీ రుణమాఫీ చేయలేదని అన్నారు. కొద్ది మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేసి పూర్తిస్థాయిలో చేశామని నమ్మబలుకుతున్నారని అన్నారు. కానీ అనేక మంది రైతులకు రుణమాఫీ కాలేదని అన్నారు. రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలోనైనా ఏ గ్రామంలోనైనా వెళదామని అక్కడ రైతులందరికీ రుణమాఫీ జరిగిందని కాంగ్రెస్ నాయకులు నిరూపించగలరా అని అన్నారు. అవసరమైతే తాను ముఖ్యమంత్రి నియోజకవర్గానికైనా వస్తానని రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ జరిగినట్లు నిరూపించాలన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రైతులకు రైతుబంధు అడగకపోయినా ఇచ్చామని రైతులను అన్ని విధాలుగా ఆదుకున్నామన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఎన్నో సంక్షేమ పథకాలు నిరాటంకంగా కొనసాగాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏ ఒక్క హామీ సరిగా నెరవేర్చడం లేదని అన్నారు. ఆరు గ్యారెంటీల అమలు ఎక్కడికి పోయాయని అన్నారు. ఆరు గ్యారెంటీలో కొన్నింటిని మాత్రమే అమలు చేశారని మిగిలిన వాటిని అమలు చేయకుండా కల్లబొల్లి మాటలతో కాలం వెళ్లదీస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక చోట్ల తిరుగుతూ దేవుళ్ళపై ఒట్టు పెట్టుకొని ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తామని అన్నారని కానీ ఆగస్టు 15 లోపు రైతులందరికీ రుణమాఫీ చేయలేకపోయారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని ఆర్డర్ సృష్టించిన ఎన్ని కేసులు పెట్టిన తాము వెనక్కి తగ్గేది లేదని అన్నారు. రైతుల కోసం ప్రజల కోసం ఎలాంటి పోరాటాల కోసమేనా సిద్ధమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా రైతులందరికీ రుణమాఫీ చేయాలని ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని అన్నారు ప్రతి గ్రామంలో రుణమాఫీ కానీ రైతులు వారి వివరాలను తమకు పంపించాలని వారి తరపున తాము పోరాటం చేస్తామని అన్నారు అనంతరం ఆయన  ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీల తో ఆలేరుకు వెళ్లి ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడి రైతులనుదేశించి మాట్లాడుతూ రైతులకు అండగా నిలబడతామని వారి తరపున ఉద్యమిస్తామని అన్నారు ప్రతి రైతుకు రుణమాఫీ జరిగేలా కృషి చేస్తామని అన్నారు రైతులందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే రుణమాఫీ చేయాలని తెలిపారు. ఆయన వెంట కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద, దేశపతి శ్రీనివాస్, కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, బూడిద భిక్షమయ్యగౌడ్, డీసీసీబీ మాజీ చైర్మన్ మహేందర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎక్సైజ్ స్టేషన్ వద్ద నేడు వాహనాలకు వేలం పాట

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ ఎక్సైజ్ పరిధిలో పలు కేసుల్లో పట్టుబడిన వాహనాల ను నేడు వేలంపాట నిర్వహించనునట్లు కోదాడ ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ శంకర్  గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. కోదాడ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నాటు సారాయి కేసుల్లో పట్టుబడి, సీజ్ చేసిన 4 ద్విచక్ర వాహనాలకు రేపు కోదాడ ఎక్సైజ్ స్టేషన్ నందు బహిరంగ వేలంపాట నిర్వహించనున్నట్లు తెలిపారు. బహిరంగ వేలం పాటలో పాల్గొనాలనుకునేవారు రేపు ఉదయం 9 గంటలకు స్టేషన్ నందు ముందుగా ధరావతు చెల్లించాలి అన్నారు.

# ప్రభుత్వంపై విమర్శలు చేస్తే సహించం

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం

## సంగిశెట్టి క్రిస్టఫర్



వలిగొండ, మేజర్‌న్యూస్ : బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేయడం మానుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు. ఆయన గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పది సంవత్సరాలు కాలంలో రైతులను పట్టించుకోని బిఆర్ఎస్ అమరుల కుటుంబాలను. ఉద్యమకారులను పట్టించుకోని బిఆర్ఎస్ పార్టీ నేడు కల్లబొల్లి మాటలు చెబుతూ ప్రభుత్వంపై విమర్శలు చేస్తే సహించేది లేదన్నారు. రైతులను అమరుల కుటుంబాలను. త్యాగాలు చేసిన ఉద్యమకారులను. గుర్తిస్తే బిఆర్ఎస్ పార్టీ ఓటమిపాలు అయ్యేది కాదు కదా అని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రజలు ఇచ్చిన తీర్పుకు కట్టుబడి ఉండి ప్రభుత్వానికి సలహాలు సూచనలు ఇవ్వాలని ఆయన కోరారు.

# మాజీ మంత్రి హరీష్ రావు బృందం పై ఈవో ఫిర్యాదు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట ఆలయం పైన మాడవీధుల్లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యేలు సంకల్పం చేయడం పై అభ్యంతరం వ్యక్తం చేసిన ఆలయ ఈవో భాస్కర్ రావు, ప్రైవేటు వ్యక్తులతో మాడవీధుల్లో పూజలు చేయడం పై పోలీసులకు ఫిర్యాదు, అనుమతి లేని ప్రదేశంలో బిఆర్ఎస్ నేతలు బయటి పూజారులతో మాడవీధుల్లో పూజలు చేశారంటూ పిర్యాదులో పేర్కొన్న అధికారులు భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వీళ్ళ చర్యలు ఉన్నాయంటూ ఫిర్యాదులో పేర్కొన్న ఈవో భాస్కర్ రావు.

# నేడే సాయి సన్నిధిలో శ్రావణ గౌరీ లక్ష్మి

## లక్ష గాజుల పూజ



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి సాయి సన్నిధిలో శ్రావణమాసం శుక్రవారం సందర్భంగా ఉదయము సాయిసన్నిధిలో కొలువైన సరస్వతి అమ్మవారికి మరియు మహాలక్ష్మి మహాకాళి మహా సరస్వతి అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు. ఉదయం 10 గంటలకు సామూహికంగా గోకులంలో గోమాతలకు అష్టోత్తర పూజ, అనంతరము ఆలయ ప్రాంగణంలో సామూహికంగా గణపతి పూజ, గౌరీ పూజ, లలిత సహస్రనామ పారాయణం, కుంకుమార్చన, లక్ష్మీదేవికి సహస్రనామాలతో, తామర పూలతో పూజ, హారతి అనంతరము ప్రసాద వితరణ ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. గురువారం సందర్భంగా సాయిబాబా సన్నిధిలో ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనంజయ, ఆలయ కమిటీ సభ్యులు ఊరే కృష్ణయ్య, కె.వెంకటయ్య, కుంభం పుల్లారెడ్డి, తడకమల శ్రీనివాస్, భక్తులు తదితరులు ఉన్నారు.

# ఎన్‌సిడి, ఫీవర్ పై ఇంటింటి సర్వే



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని ఎన్ అన్నారం ఆరోగ్య ఉపకేంద్రం పరిధిలోని నాగులపహాడ్ గ్రామంలో సంక్రమించని వ్యాధుల (నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ (ఎన్‌సిడి)) గురించిన కార్యక్రమంలో భాగముగా బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులను కమ్యూనిటీ హెల్త్ ప్రొవైడర్ పూజ ఆధ్వర్యంలో గురువారం సర్వే నిర్వహించారు. అనంతరం వారికి మందులు వాడే విధానము, ఆహార నియమాలు వివరించారు. పద్దతి ఆహార విషయాలలో సరైన జాగ్రత్తలు వహిస్తే సంక్రమించని వ్యాధులను అదుపులో ఉంచుకోవచ్చని, సరైన జాగ్రత్తలు పాటించకపోతే (నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ (ఎన్‌సిడి)) సంక్రమించని వ్యాధులు ప్రాణాంతకమని అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికీ సర్వే నిర్వహించి జ్వర లక్షణాలు ఏమైనా ఉన్నాయా అని అందుకు సంబంధించిన ప్రశ్నలను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. జ్వరం లక్షణాలు ఉంటే వెంటనే ఆరోగ్య సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ లక్ష్మి, ఆశాలు పార్వతి, రజిత, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

***శాలిగౌరారం :*** మండలంలోని గురజాల గ్రామంలో వైద్య సిబ్బంది ఇంటింటా ఫీవర్



సర్వే గత మూడు రోజులు నుంచి చేపడుతున్నారు. కుటుంబంలో ఎంత మంది ఉన్నారు. వారి ఆరోగ్య పరిస్థితి ఎలా ఉంద నే పూర్తి సమాచారాన్ని సేకరిస్తున్నారు. ఎవరికైనా అనారోగ్యానికి గురయితే తమకు సమాచారం అందించాలని కోరారు. వర్షాకాలం అయినందున పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రత పాటిస్తూ పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఇంట్లో, బయట నీరు నిల్ల ఉన్నట్లయితే ఈగలు, దోమలు వ్యాప్తి చెంది అంటురోగాలు వస్తాయని తెలిపారు. ఈ సర్వేలో ఆశా వర్కర్ ధనలక్ష్మి, అన్సార్, జయమ్మ, అంగన్వాడీ టీచర్ ముత్యాల ప్రమీల తదితరులు ఉన్నారు.

# చేనేత జౌళిశాఖ ఆధ్వర్యంలో శిక్షణ

## దండేంపల్లి సత్తయ్య

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : పద్మనగర్‌లో చేనేత జౌళిశాఖ నల్లగొండ జిల్లా ఆధ్వర్యంలో ఇండియన్ ఇనిస్ట్యూట్యూషన్ హ్యాండ్లూమ్ టెక్స్‌టైల్స్ కోర్స్‌లో పదవ తరగతి ఉత్తీర్ణులైన వయసు 15 నుండి 23 సంవత్సరాల వారు చేరడానికి అవకాశాల గురించి జరిగిన అవగాహన సదస్సులో మాట్లాడుతున్న రాష్ట్ర చేనేత జౌళి శాఖ అడిషనల్ డైరెక్టర్ పి.వెంకటేశం జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ ద్వారక్ తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్, తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, పద్మనగర్ ఏరియా అధ్యక్షులు గంజి నాగరాజు, జౌళి శాఖ డివో ప్రసాద్ పాల్గొన్న పవర్లూమ్ కార్మికులు.



# మునుగోడు మండల వ్యవసాయ అధికారిగా సరస్వతి పద్మజ



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు మండల వ్యవసాయ అధికారిగా ఏస్.పద్మజ గురువారం పదవి బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన వ్యవసాయ అధికారి సూధగాని శ్రీనివాస్ గౌడ్ సాధారణ బదిలీలలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలానికి బదిలీపై వెళ్లారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం నుండి బదిలి పై మునుగోడు మండలానికి వ్యవసాయ అధికారిగా వచ్చారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

## వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి




మోతె, మేజర్‌న్యూస్ : అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఇండ్లు మంజూరు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు అన్నారు. గురువారం మండల పరిధిలోని రాఘవాపురం ఎక్స్‌రోడ్‌లోని శ్రీనివాస ఫంక్షన్ హాల్‌లో గత రెండు రోజులుగా జరుగుతున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతుల ముగింపు సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో ఏ ఒక్క కుటుంబానికి ఇల్లు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు అవుతున్న నేటికీ ఏ ఒక్క కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయలేదన్నారు. ఎన్నికల ముందు 6 గ్యారంటీ స్కీములను అమలు చేస్తామని చెప్పిన ప్రభుత్వం నేటికీ పూర్తిస్థాయిలో ఇచ్చిన హామీలు అమలు చేయలేదని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 40 లక్షలకు పైగా ప్రజలు రేషన్ కార్డు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా పంపిణీ పథకం ద్వారా పేదలందరికీ సబ్సిడీ ధరపై 14 రకాల నిత్యవసర వస్తువులను అందించాలని కోరారు. పేదల చేతిలో ఉన్న అసైన్మెంట్ భూములకు వెంటనే పట్టాలు ఇవ్వాలని కోరారు. వ్యవసాయ కార్మికుల కనీస వేతనాల పెంపుకై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జీవో విడుదల చేసి పెరిగిన వేతనాలపై గ్రామ సభలు, పోస్టర్లు, కరపత్రాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించి పెరిగిన కూలి రేట్లు అమలు అయ్యేలా ప్రతిష్ట చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. 60 సంవత్సరాలు నిండిన వ్యవసాయ కార్మికులకు7500 రూపాయలు పింఛన్ ఇవ్వాలని కోరారు. సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న 12 కోట్ల ఉపాధి వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షులు ములుకూరి గోపాల్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘంజిల్లా ఉపాధ్యక్షులుకడెం కుమార్, సోమపంగా జానయ్య,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కిన్నెర పోతయ్య, మహిళా కూలీల కన్వీనర్ జంపాల స్వరాజ్యం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు కల్లేపల్లి భాస్కర్, ఆరే రామకృష్ణారెడ్డి, గుండు సైదయ్య, పులసరి వెంకట ముత్యం,వనం సోమయ్య, ఎన్‌పిఆర్‌డి జిల్లా అధ్యక్షులు అర్వపల్లి లింగయ్య, డివైఎఫ్ఐ మండల అధ్యక్షులుబూడిద లింగయ్య, జిఎంపిఎస్ మండల కార్యదర్శి ఎర్రబోయిన మల్సూర్, తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి సోమగాని మల్లయ్య, సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి దోసపాటి శ్రీనివాస్, నాయకులు చర్లపల్లి మల్లయ్య, చాట్ల ముత్తయ్య, గుగులోతు కృష్ణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బోనమెత్తిన రామన్నపేట మాజీ సర్పంచ్ గోదాసు శిరీష పృథ్వీరాజ్



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో ముత్యాలమ్మ బోనాల ఉత్సవాలను స్థానిక మాజీ సర్పంచ్ గోదాసు శిరీష పృథ్వీరాజ్, బోనంను వ్యాప ఆకులు పసుపు, కుంకుమలతో అలంకరించుకుని డప్పులతో ఊరేగింపుగా తీసుకువెళ్లి ముత్యాలమ్మ తల్లికి నైవేద్యంగా సమర్పించి బోనాల ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రామన్నపేట పట్టణ ప్రజలను ఆర్థికంగా, సుఖ, సంతోషాలతో, ఆయు ఆరోగ్యాలతో ఉంచాలని ముత్యాలమ్మ తల్లి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్, లాల్ బహుదూర్, మాజీ సర్పంచ్ ఆకవరపు మధు బాబు, మాజీ ఎంపీటీసీ సాల్వేరు అశోక్, మాజీ ఎంపీటీసీ ఉటుకూరి శోభ నర్సింహా, పంచాయతీ కార్యదర్శి కధీర్, పట్టణ ప్రముఖులు గోదాసు సుగ్రీవులు, జెల్ల వెంకటేశం, బందెల రాములు, రామిని రమేష్, భైరబోయిన రమేష్, కోట సుధాకర్, వీరమల్ల వెంకటయ్య, వనం బిక్సమ్, లావణం ఉపేందర్, నిఖిల్ స్వామి, గంగపురం వెంకటయ్య, భూపతి నర్సింహా, కందుల హనుమంత్, గర్క సత్యనారాయణ, మోటే లక్ష్మణ్, ఇతపుల రాజు మోటే రమేష్, సిందం లింగయ్య, మోటే అంజయ్య, గోదాసు భాస్కర్ బాలాగోని మల్లయ్య, మెడీ శంకర్, ఎండి నాసార్ మిర్యాల మల్లేష్, లెంకలా ప్రవీణ్, కొమ్ము శేఖర్, గొలుసుల ప్రసాద్, గోపాల్, గురకు శివ, సమ్మయ్య, డాక్టర్ కరుణాకర్, బట్టే సంతోష్, పల్లపు రవి, జవ్వాజి శ్రీకాంత్, గోదాస్ శ్రీనివాస్, గట్కా నర్సింహా, పాండు రంగా చారీ,సైదులు, ధ్రువ, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

## – తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీఎస్ యూటీఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్ కుమార్

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీఎస్ యూటీఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ అనిల్ కుమార్ అన్నారు. ఆ సంఘం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్ సత్యనారాయణ, బండ్ల రమేష్ ల ఆధ్వర్యంలో భక్తాళపురం, నూర్జహన్ పేట, చీదెళ్ళ, గాజుల మొల్కాపురం, లింగాల గ్రామాల్లోని పాఠశాలల్లో గురువారం నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ పిఆర్సి నివేదిక తెప్పించుకొని అమలు చేయాలని, పెండింగ్ డిఎలను మంజూరు చేయాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ ను రద్దు పరచాలని, లెఫ్ట్ ఓవర్ వేకెన్సీస్ లో జిహెచ్ఎంలను నింపాలని, కేజీబీవీ ఉద్యోగుల బదిలీలు పరస్పర బదిలీలు కాకుండా జనరల్ బదిలీలను చేపట్టాలని అన్నారు. అవసరం ఉన్న పాఠశాలల్లో అకాడమిక్ ఇన్స్ట్రక్టర్లను నియమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బి రాంజీ, గోపతి రామారావు తదితరులు పాల్గొన్నారు.



# నిబంధనలు పాటించని ఫార్మా కంపెనీలపై చర్యలు తప్పవు

## భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : నిబంధనలు పాటించకుండా ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న ఫార్మా కంపెనీలపై కఠిన చర్యలు తప్పవని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారము ఉదయం పోచంపల్లి మండల పరిధిలోని దోతి గూడెం గ్రామ శివారులో ఉన్న రసాయన కంపెనీలను కలెక్టర్ జెండగే హనుమంతు కొండిబా, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారి సంగీత తో కలిసి వారు కంపెనీలను సందర్శించారు. ఈ సందర్భంగా కంపెనీలన్నిటిని తిరుగుతూ వ్యర్ధ రసాయనాల కోసం చేసిన ప్లాంట్లను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దోతిగూడెం గ్రామ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న కెమికల్ కంపెనీలపై గత పార్లమెంట్ సీజన్లో ఇప్పటికే ప్రస్తావించానని ఆయన అన్నారు. నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా వ్యర్ధ రసాయనాలను భూగర్భంలో కలుపుతూ వాయు కాలుష్యం వెదజల్లుతున్న కంపెనీల పద్ధతి మార్చుకోవాలని గతంలోనే వారిని హెచ్చరించారని ఇప్పటివరకు వారు ఎలాంటి స్పందన లేకుండా ఇష్టానుసారంగా వ్యవహారం చేస్తున్నారని వారు అన్నారు. వారికి 15 రోజులు గడివిచ్చి మరోసారి భూగర్భ జల, వాయు కాలుష్య పరీక్షలు నిర్వహించి కంపెనీల సంబంధించిన నివేదికను పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు అందించి నిబంధనలు పాటించని కంపెనీలపై చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నానని వారు అన్నారు. దోతి గూడెం కెమికల్ కంపెనీల తో పోరాటంఇప్పటిది కాదని గత పదేండ్లుగా కంపెనీలు నిబంధనలు పాటించకుండా ఈ గ్రామంతోపాటు పోచంపల్లి మండలాన్ని పూర్తిస్థాయి జల, వాయు కాలుష్యంతో నింపుతూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నాయని ఆయన అన్నారు. కంపెనీలు ఏ నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా వ్యర్ధ రసాయనాలను వదులుతున్న యని గ్రామ ప్రజలు ఆరోపించడంలో నిజం నిర్ధారించడానికి ఇక్కడికి వచ్చామని వారన్నారు. కచ్చితంగా నిబంధనలు పాటించి జల, వాయు కాలుష్యాలు నివారణ చర్యలు చేపట్టనికెమికల్ కంపెనీలు మరో 15 రోజుల్లోకి వచ్చి పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులతో నమూనాలను సేకరించి నిబంధనలు పాటించని కంపెనీల ను పూర్తిస్థాయిలో రద్దు చేసే విధంగా చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. అధికారంలో ఉన్న లేకున్నా ప్రజల తరఫున పోరాటం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు సామ మధుసూదన్ రెడ్డి, మాజీ గ్రామ సర్పంచ్ బాల మల్లేష్ యాదవ్, చినలచ్చి లింగ స్వామి, మండల, పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శిలు బోదాస్ చిన్న ఈదయ్య, బండారు ప్రకాశ్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు గోరంటి శ్రీనివాస్ రెడ్డి, పడమటి భూపాల్ రెడ్డి, కొట్టం కరుణాకర్ రెడ్డి, దోతుగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు ముద్దం శేఖర్, నాయకులు మందాడి బాల్ రెడ్డి, బాలం శ్రీశైలం, అంతమ్మ గూడెం గ్రామ శాఖ అధ్యక్షులు రావుల లింగస్వామి, నాయకుల సురకంటి మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

## అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ మేజర్‌న్యూస్ః గ్రామాలలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉన్నందున గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీరు అందిచాలన్నారు. గ్రామాలలో మిషన్ భగీరథ వాటర్ ట్యాంకుల ద్వారా నీటిసరఫరా చేయాలని, గ్రామ పంచాయతీ వాటర్ ట్యాంకులు ద్వారా నీటిని అందించాలని అధికారులు గ్రామాలలో క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించి గ్రామాలలో ఉండే బోర్వెల్స్ , హ్యాండ్ పంప్స్ పనితీరు పరిశీలించాలన్నారు. పనిచేయని బోర్‌వెల్స్ హ్యాండ్ పంప్స్‌ను మరమ్మత్తులు చేయాలన్నారు. కురుస్తున్న భారీ వర్షాలు, తుఫానుల కారణంగా దోమలు, అంటు వ్యాధులు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మండలంలోని పలు పంచాయతీల్లో ప్రత్యేక పారిశుద్య పనులు చేపట్టాలని అన్నారు. గ్రామాలలో ప్రతి రోజు విధిగా పారిశుద్య పనులు, ఫాగింగ్ చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలాల ఎంపిడివోలు, పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

# డికె మోటార్స్ కార్ సర్వీసింగ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

దేవరకొండ, మేజర్‌న్యూస్ : దేవర కొండ పట్టణంలోని మహబూబ్‌నగర్ రోడ్డు కుంకుడు చెట్టు వద్ద ఏర్పాటు చేసిన డికె మోటార్స్ కార్ సర్వీసింగ్ ప్రారంభోత్సవ





కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై డికె మోటార్ కార్ సర్వీసింగ్‌ను ప్రారంభించి షాప్ యజమానికి శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపీ ముత్యాల సర్వయ్య, మాజీ ఎంపిటిసిలు లక్ష్మణ్, హేమ్ల నాయక్, సాగర్, బాబు, బదర్ సింగ్, చందంపేట మండల యువజన విభాగ అధ్యక్షులు సాయిరాం రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ క్రిస్టియన్ జేఏసీ రాష్ట్ర సదస్సు వాల్ పోస్టర్ ఆవిష్కరణ

## – రవి కుమార్

భువనగిరి మేజర్‌న్యూస్ఃసెప్టెంబర్ -26వ తేదిన హైద్రాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో జరుగు తెలంగాణ క్రిస్టియన్ జేఏసీ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని కోరుతు భువనగిరి మండల పరిదిలోని నందనం గ్రామములో వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమము రాష్ట్ర చైర్మన్ జిలుకర రవి కుమార్,ఉమ్మడి నల్లగొండ జిల్లా చైర్మన్ కొండాపురం అంజయ్య ఆద్వర్యంలో నిర్వహించారు. వీరితో పాటు ఉమ్మడి నల్లగొండ జిల్లా జేఏసీ కన్వీనర్ సిహెచ్ జాన్,జిల్లా కో అర్డినేటర్ ఎదురుగట్ల ఆనందరావు,పాస్టర్ పౌల్,బ్రదర్ లింగస్వామి ,బ్రదర్ ప్రేమ్ కుమార్,సిస్టర్ జయ పాల్గోన్నారు. అనంతరం మాటలాడుతు తెలంగాణ ఉద్యమములో కీలక పాత్ర పోషించిన క్రిస్టియన్ జేఏసీకి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ ఫలాలను అందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు.

# స్వర్ణగిరిలో స్వామి వారికి నివేదన చేసి మంగళ హారతులు సమర్పణ

భువనగిరి మేజర్‌న్యూస్ఃప్రతి గురువారం స్వామి వారికి పూజ అనంతరం మూలవిరాట్ అన్ని అభరణాలు ,పువ్వులు మెదలైన వాటిని విసర్జిస్తారు. దోతి మరియు ఉత్తరీయంలో బంగారు వాకిలి ముందు మండపలంలో ఆలయ అర్చకులు ఆర్జిత సేవను నిర్వహించారు. స్వామి వారికి జరిపే అన్నకుటోత్సవాన్ని తిరుప్పావడ సేవ అని అంటారు. నైవేద్య సమయంలో తిరుప్పావడ సేవ జరుగుతుంది. సుమారు 450కిలోల లన్న ప్రసాదాన్ని లడ్డు,వడ,పులివోర తదితర పిండి వంటలను స్వామి వారికి నివేదన చేసి మంగళ హారతులు సమర్పించారు.

# కృష్ణవేణి నది హారతి వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బాలు నాయక్

నేరేడుగొమ్ము మేజర్ న్యూస్ః నేరేడుగొమ్ము మండలంలోని పెద్దమునిగల్ గ్రామంలో శనివారం నాడు నిర్వహించే శ్రీశ్రీశ్రీ గంగా సమేత శ్రీ కేదారేశ్వర స్వామి దేవాలయం కృష్ణవేణి నది హారతి వాల్ పోస్టర్‌ను గురువారం నాడు దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ కార్యక్రమంలో పెద్దమునిగల్ సీనియర్ నాయకులు నాయిని మాధవ రెడ్డి, మాజీ ఎంపిటిసి గడ్డం వెంకటయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## పాండ్యా నాయక్ యూత్ ఆధ్వర్యంలో

# ఉచిత మెడికల్ క్యాంప్

చివ్వెంల మేజర్ న్యూస్ః మండల పరిధిలోని పాండ్యా నాయక్ తండాలో గురువారం ఉచిత మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ గ్రామీణ పేద ఆరోగ్యం కోసం పాండ్యా నాయక్ యూత్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయడం మాకు సంతోషంగా ఉందని అన్నారు. నిరుపేదలకు ఉచిత వైద్యం సేవ చేస్తే దేవుడికి చేసినట్లే అని వర్షాకాలంలో పలు అంటువ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున శిభిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఉచిత మందులు పంపిణీ చేశారు. సుమారు 60 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ వో డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ మౌనిక, కార్యదర్శి మంగమ్మ, ఏఎన్ఎం జ్యోతి, అంగన్వాడీ శారద, ఆశా సైదమ్మ, ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ పేరుతో ఒక మొక్క నాటండి

## ఎంపీడీవో జ్యోతిలక్ష్మి

శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : పర్యావరణ పరిరక్షణ కోసం అందరూ కట్టుబడి ఉండాలని శాలిగౌరారం ఎంపీడీవో జ్యోతిలక్ష్మి అన్నారు. వన మహోత్సవంలో భాగంగా గురువారం మండలంలోని పెర్కకొండారం గ్రామంలో నాటుదాం ఒక చెట్టు అమ్మ పేరు మీద కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ అందరూ విరివిగా మొక్కలు నాటడం ద్వారా తల్లి లాంటి ప్రకృతిని కాపాడిన వాళ్లం అవుతామన్నారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

**ఆత్మకూర్(ఎం) :** మండల పరిదిలోని సర్వేపల్లి గ్రామములో గురువారం రోజున నాటుదాం ఒక చెట్టు అమ్మ పేరు మీద అనే కార్యక్రమములో భాగంగా మొక్కలను ఎంపీడీవో రాములు నాయక్ నాటినారు. అలాగుననే తుక్కాపురం గ్రామములో కూడ స్పెషల్ అఫీసర్ పద్మావతి పాఠశాలలో చెట్లను నాటినారు. ఈ కార్యక్రమములో ఎపివో రమేష్,టిఎ శ్రీశైలం,పంచాయితి కార్యదర్శి బాలరాజు,మాజీ సర్పంచ్ ఎల్లయ్య,తుక్కాపురం ఫీల్డ్ అసిస్టేంట్ దంతూరి శ్రీనివాస్,పాల్గోన్నారు. బిఎన్‌జి 1

# భువనగిరి వైద్య కళాశాల ఆసుపత్రిని సందర్శించిన ప్రపంచ బ్యాంక్ బృందం

భువనగిరికలెక్టరేట్ మేజర్‌న్యూస్ఃయాదాద్రిభువనగిరి జిల్లాను సందర్శించిన గ్లోబల్ ప్రాక్టీస్ ఫర్ హెల్త్,న్యూట్రిషన్ మరియు పాపులేషన్,సౌత్ ఏసియా బృందం. గురువారం ఈ బృందం భువనగిరి జిల్లా కేంద్రంలోని భువనగిరి వైద్య కళాశాల ఆసుపత్రిని ,తెలంగాణ డయాగ్నోటిక్ సెంటర్,భువనగిరి మరియు అనంతారం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ను సందర్శించినారు. గ్లోబల్ ప్రాక్టీస్ ఫర్ హెల్త్,న్యూట్రిషన్ మరియు పాపులేషన్,జౌత్ ఏసియా ప్రతినిధుల బృందం అపర్ణ సోమనాథన్ ప్రాక్టీస్ మేనేజర్ అజయ్ టాండన్,లీడ్ హెల్త్ ఎకనామిస్ట్,అమిత్ నాగరాజ్,సీనియర్ హెల్త్ స్పెషలిస్ట్ లక్ష్మి శ్రీపాద,టెక్నికల్ కన్సల్టెంట్ వారు జిల్లా ప్రదాన ఆసుపత్రి మరియు తెలంగాణ డయాగ్నోటిక్ సెంటర్‌లోని ఉన్న సౌకర్యాలు ,పరికరాలు,రోగులకు అందుతున్న సేవలు ,అందులో సిబ్బంది అందిస్తున్న సేవలు మరియు రిజిస్టర్‌లను తనిఖీ చేసారు. తెలంగాణ డయాగ్నోస్టిక్ హబ్‌లో అందిస్తున్న రక్త పరిక్షల వివరాలు రక్త నమూనాలు జిల్లాలోని వివిధ ఆసుపత్రుల నుండి తెలంగాణ డయాగ్నోస్టిక్ హబ్‌కు చేరే రవాణా సౌకర్యాలు పరిశీలించారు. రక్త పరీక్షలు చేసే యంత్రాలను పరిశీలించి ,రక్త పరిక్షల రిపోర్ట్ రోగులకు చేరే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. భువనగిరి వైద్య కళాశాల ఆసుపత్రిలో అందుతున్న మెరుగైన వైద్య సేవలను గురించి అక్కడ ఉన్న రోగులను అడిగి తెలుసుకున్నారు. మేరేగైన వైద్య సేవలు అందించడం కోసం తగిన సూచనలు ఇచ్చారు. రోగులకు అవసరమైన సామాగ్రిని పరిశీలించారు.

# ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలి

## నల్గొండ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్



దేవరకొండ మేజర్ న్యూస్‌: దేవరకొండ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ధర్నా నిర్వహించి మాట్లాడుతూ రైతులకు వందశాతం రుణమాఫీ చేస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ సర్కార్ రైతులను, ప్రజలు, ఆ దేవుళ్లను మోసం చేసిందని నల్గొండ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదేశాల మేరకు గురువారం ఆర్డీవో కార్యాలయంలో ధర్నా నిర్వహించి మాట్లాడుతూ రైతులకు వందశాతం రుణమాఫీ చేస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ సర్కార్ ఇప్పటి వరకు పావలా వంతుకూడా రుణమాఫీ చేయలేదన్నారు. మరోవైపు రైతుబంధు ఊసే ఎత్తడం లేదన్నారు. క్యాబినెట్లో 31 వేల కోట్లు అని చెప్పి బడ్జెట్లో 26 వేల కోట్లే కేటాయించారని, అయితే ఇప్పటి వరకు 17వేల 933 కోట్లు మాత్రమే విడుదల చేసినట్లు చెప్తున్న ప్రభుత్వం రైతుల ఖాతాల్లో మాత్రం 7వేల500 కోట్లు మాత్రమే వేసిందనాన్రు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్, పిఎసిఎస్ చైర్మన్‌లు పల్లా ప్రవీణ్ రెడ్డి, మాధవరం శ్రీనివాస్ రావు, మండల అధ్యక్షులు వెల్లుగురి వల్లపురెడ్డి, రాజినేని వెంకటేశ్వర రావు, రమావత్ దస్రు, ముక్కమల్ల బాలయ్య, గాజుల ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

**చండూర్ :** మున్సిపాలిటీలో రుణమాఫీకోసం ధర్నా కార్యక్రమంలో పాల్గొని





మాట్లాడుతూ రైతు కొరకు రైతు రుణమాఫీ కోసం మేము ఇక్కడ పోరాడుతుంటే ఇక్కడ గెలిచిన ఎమ్మెల్యే మాత్రం ఢిల్లీలో మంత్రి పదవి కోసం పోరాడుతున్నాడని అన్నారు. ఇక్కడున్న ఎమ్మెల్యేకు కాంట్రాక్టులు, పదవుల కోసమే తప్ప ఈ ప్రాంత సమస్యలు ఆయన పట్టించుకోవడం లేదన్నారు. అవనసరమైన ఆంక్షలతో రైతులకు రుణమాఫీ చేయకుండా రైతులను ఈ ప్రభుత్వం మోసం చేస్తుందని, షరతులు లేకుండా 2 లక్షల రూణమాఫీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మునుగోడు, నాంపల్లి, మర్రిగూడెం, గట్టుప్పల్ మండలాల బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**పాలకవీడు :** గురువారం మండల కేంద్రంలో మాజీ మంత్రి కల్వకుంట తారక రామారావు ఆదేశానుసారం నియోజకవర్గ సమన్వయకర్త వంటెద్దు నరసింహారెడ్డి ఆదేశాల మేరకు సీఎం రేవంత్ రెడ్డి రైతులకు చేస్తున్న అన్యాయంను కండిస్తూ ధర్నా చేసి అనంతరం ఎంఆర్‌వోకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంజిరెడ్డి మాట్లాడుతూ 15000 కోట్ల రైతు భరోసా ఎగ్గొట్టి 17,689 కోట్లు రుణమాఫీ చేసి 2 లక్షల రుణాలు తీర్చేశాం అని చెప్పుకున్నారు. రుణమాఫీ చేయకుండానే రుణమాఫీ పూర్తయిందని సీఎం, మంత్రులు అబద్దపు ప్రకటనల కారణంగానే రైతులు



ఆందోళనకు గుర్రై నిరసనలు తెలుపుతున్నారు. ఉద్యోగులు, నిరుద్యోగులు, రైతులు, రైతుకూలీలు, మహిళలు అందరిని కాంగ్రెస్ ప్రభుత్వం వంచించిందన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ ఎరడ్ల సత్యనారాయణ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు తాడికొండ వెంకట్ రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు రాగిరెడ్డి లక్ష్మారెడ్డి, మండల నాయకులు లక్ష్మీనారాయణ, నాగుల్ మీరా, సతీష్, అశోక్, పుట్ల నాగేశ్వరరావు, వెంకట్ నాయుడు, మహబూబ్ అలీ, నాగేశ్వరరావు, సిద్దు, ప్రశాంత్, రాజు, తరుణ్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

**భూదాన్‌పోచంపల్లి :** కాంగ్రెస్ ప్రభుత్వం అన్న మాట ప్రకారం నిబంధనలు



లేకుండా ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి అన్నారు. గురువారము భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి రైతుకు పూర్తిస్థాయి రుణమాఫీ అందించాలని నిరసిస్తూ నేతాజీ చౌరస్తా వద్దధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు మాయ మాటలు చెప్పి ఓట్లు దండుకున్న తర్వాత నేడు రైతులను పూర్తిగా ఇబ్బందులను గురి చేస్తున్న ప్రభుత్వంకాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన అన్నారు. ఎన్నికల ముందు 42 వేల కోట్లకు ఉన్న రుణమాఫీని చేస్తానని చెప్పిన ప్రభుత్వం నేడు చిన్న ,సన్న, పెద్ద, రైతులను వివిధ నిబంధనలు పెట్టి ప్రతిరోజు బ్యాంకుల చుట్టూ వ్యవసాయ కార్యాలయాలు చుట్టూ తిప్పుతూ చేసింది మాత్రం కేవలం 18 వేల కోట్లు మాత్రమే నని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన వట్టి మాటలని ఇప్పటికే గ్రహించిన నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లడానికి భయపడుతూ ప్రత్యేక అధికారుల పాలనతో గ్రామాల అభివృద్ధిని కుంటూపరుస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇకనైనా ప్రజల, రైతులు మేలుకొని మాయ మాటలు చెప్పే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మేది లేదని ఆయన అన్నారు. ప్రతి రైతుకు రుణమాఫీ అందించే వరకు బిఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన నిలబడి ఉద్యమం చేయడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, పిఎసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి, కౌన్సిలర్ గుండు మధు, సామల మల్లారెడ్డి, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు సామ రవీందర్ రెడ్డి, రైతు సమన్వయ సమితి కన్వీనర్ రావుల శేఖర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ముత్యాల మహిపాల్ రెడ్డి, నోముల మాధవరెడ్డి, ఫకీరు సుధాకర్ రెడ్డి, మహేష్, ఐత రాజు బిక్షపతి, మండల, పట్టణ ప్రధాన కార్యదర్శి చిలువేరు బాల నరసింహ, గునిగంటి మల్లేష్ గౌడ్, పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు గుండు రాజేశ్వరి, యువజన విభాగం మండల అధ్యక్షుడు కలుకూరి శ్రీకాంత్, నాయకులు ఫకీరు సుధాకర్ రెడ్డి, కుడికాల బలరాం, తంగేళ్ల దశరథ, కర్నాటి అంజమ్మ, మెరుగు జన్నయ్య, నక్కరాజిరెడ్డి, సిద్ధ గౌని లింగస్వామి, శేఖర్, ప్రభాకర్, సీత శ్రవణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.



**వలిగొండ :** ప్రభుత్వం విధించిన షరతులను ఉపసంహరించుకోవాలని రుణం తీసుకున్న రైతులందరికీ రుణమాఫీ చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు గురువారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పిలుపు మేరకు బీఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో వలిగొండ మండల కేంద్రంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైతాంగానికి ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన మాట తప్పిందని కొద్ది మందికి మాత్రమే రుణమాఫీ చేసి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు రైతుల ఓట్ల కోసం రుణమాఫీ హామీ ఇచ్చి నిబంధనల పేరుతో అనర్హులను చేసి రైతులను దగా చేస్తుందని పేర్కొన్నారు ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ ఎలాంటి షరతులు లేకుండా వర్తింపచేయాలని అన్నారు. రేషన్ కార్డు పేరుతో, ఐటీ పేరుతో ఉద్యోగస్తుల పేరుతో భార్య భర్తను వేరుచేసి తలా లక్ష ఇలాంటి షరతులతో రైతులను పథకానికి దూరంగా ఉంచేందుకు ప్రయత్నిస్తుందన్నారు. అదే జరిగితే బీఆర్ఎస్ పార్టీ రైతుల కోసం పోరాటం చేస్తుందని రైతులందరికీ రెండు లక్షల రూపాయలు రుణం వర్తించేదాకా మిశ్రమించేది లేదని అన్నారు రుణం తీసుకునేటప్పుడు లేని రేషన్ కార్డు నిబంధన ఇప్పుడు ఎందుకని ప్రశ్నించారు పట్టాదారు పాసుబుక్ ఆధారంగానే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మొగుళ్ల శ్రీనివాస్ మాజీ రైతు మండల కోఆర్డినేటర్ పడమటి మమతా నరేందర్ రెడ్డి మాజీ మత్స్యగిరి గుట్ట చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి మహిళా విభాగం మండల అధ్యక్షురాలు మద్దెల మంజుల టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎండి అఫ్రోజ్ కొమురెల్లి బాలకృష్ణారెడ్డి కీసర్ల సత్తిరెడ్డి ఢిల్లీ మల్లారెడ్డి నాగెల్లి యాదగిరి, కొండూరు వెంకటేశం, ఏనుగు అంజిరెడ్డి, పోలేపాక సత్యనారాయణ, ఎడవెల్లి శాంతి కుమార్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**కోదాడ :** రుణమాఫీ మీద కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని, సగం





మందికి కూడా రుణమాఫీ చేయలేదని, రుణమాఫీ వర్తింపజేయాలని బారాస రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపుమేరకు గురువారం మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. పెద్ద ఎత్తున నినాదాలతో ప్రభుత్వ తీరుపై నిరసన తెలిపారు. అనంతరం ఆర్డీవోకి రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ అందజేయాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని, దొంగ హామీలతో గద్దెనెక్కిందని మల్లయ్య యాదవ్ మండిపడ్డారు. రుణమాఫీ అమలు కానీ రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ కానీ రైతులతో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అన్ని స్థాయిల మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, పార్టీ నాయకులు, రైతు సంఘాలు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడి దుర్మార్గమైన చర్య

## బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు శిర్గమళ్ళ కిషోర్



మునుగోడు, మేజర్ న్యూస్ : మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్, బీఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ నేతలు దాడి చేయడం దుర్మార్గమైన చర్య బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు శిర్గమళ్ళ కిషోర్ మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు గురువారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి పట్టణంలో రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్, బీఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ నేతలు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ గురువారం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కారు అద్దాలు ధ్వంసం చేసి రాళ్లు, కోడిగుడ్లతో దాడి చేయటం పిరికి పంద చర్యగా అభివర్ణించారు. ప్రజాపాలన అంటే ఇదేనా అని ఆయన సూటిగా ప్రశ్నించారు.

సూర్య



# హరీష్ రావు రాకతో యాదగిరిగుట్ట అపవిత్రం

## రైతులందరికీ రుణమాఫీ చేసి తీరుతాం

## ఏ ముఖం పెట్టుకొని యాదగిరిగుట్టకు వచ్చారు

## మీ పాలనలో అన్ని స్కామ్ లే

## ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : మాజీ మంత్రి హరీష్ రావు ఆయన బృందం యాదగిరిగుట్టకు వచ్చి అప విత్రం చేశారని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మండిపడ్డారు. గురువారం ఆయనకు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా రైతులకు రుణమాఫీ చేసిందని అన్నారు కొన్ని సాంకేతిక కారణాల వల్ల కొంతమంది రైతుల రుణమాఫీ పెండింగ్లో ఉందని వారందరికీ కూడా రుణమాఫీ జరిగి తీరుతుందని అన్నారు. ఈ మేరకు ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారని అన్నారు. ఉద్దేశపూర్వకంగా బిఆర్ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వం పై లేనిపోని విమర్శలు ఆరోపణలు చేస్తుందని అన్నారు. హరీష్ రావు యాదగిరిగుట్టకు వచ్చి అపవిత్రం చేశారని అందుకే కొండపైన హరీష్ రావు బృందం తిరిగిన ప్రాంతంలో నీటితో శుభ్రం చేశామని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో అనేక విధాలుగా మోసం చేసిన హరీష్ రావు ఆయన మామ కేసీఆర్ ఆయన బావమరిది కేటీఆర్‌లు తెలంగాణ ఉద్యమం పేరుతో తెలంగాణ పేరుతో లబ్ధి పొందారని అన్నారు. యాదగిరిగుట్ట అభివృద్ధి పేరుతో కూడా అనేక విధాల లబ్ధి పొందారు అని అందుకే నరసింహ స్వామి వారిని క్షమించలేదని అన్నారు .అటు ప్రజలు ఇటు దేవుడు వారిని తగిన విధంగా శిక్షించారని అందుకే వారు ఘోరంగా ఓటమిపాలయ్యారని అన్నారు పార్లమెంటు ఎన్నికల్లో ఒక్క సీటు కూడా రాకుండా వారిని జీరో స్థాయికి ప్రజలు తీసుకువచ్చారని అన్నారు. ఇకనైనా వారు తగిన విధంగా బుద్ధి తెచ్చుకొని మసులుకోవాలని అన్నారు ఉద్యమ కాలంలో హరీష్ రావుకు పెట్రోలు గుర్తుంది కానీ అది అగ్గి పెట్టె గుర్తు లేదా అగ్గిపెట్టరావు అని అన్నారు. హరీష్ రావుకు ఏం చేయాలో పాలుపోవడం లేదని అందుకే ఎక్కడెక్కడికో తిరుగుతున్నారని విమర్శించారు సెక్రటేరియట్‌లో రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టి తీరుతామని అన్నారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన నాయకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు ఆయన విగ్రహాన్ని సెక్రటేరియట్లో పెట్టవద్దు అని అనడానికి కేటీఆర్ హరీష్ రావు ఎవరు అని ప్రశ్నించారు. రాజీవ్ గాంధీ విగ్రహం పై చేయి వేసే దమ్ము వారికి ఉందా అని అన్నారు సెక్రటేరియట్లో దేశం కోసం ప్రాణత్యాగం చేసిన నాయకుడు రాజీవ్ గాంధీ విగ్రహం కాకుండా కెసిఆర్ విగ్రహం ఎందుకు పెడతారని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు సాగుతుందని అన్నారు గత పదేళ్ల కాలంలో కేసీఆర్ ప్రభుత్వం చేయలేని పనులను అభివృద్ధి కార్యక్రమాలను తాము చేస్తున్నందువల్లే వాళ్లు పోతున్నారని విమర్శించారు తెలంగాణ తల్లి విగ్రహం ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు తాము తెలంగాణ తల్లి విగ్రహంతో పాటు రాజీవ్ గాంధీ విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేస్తామని అన్నారు. అంతకుముందు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి యాదాద్రి కొండపైకి వెళ్లి వాటర్ ట్యాంకర్లతో హరీష్ రావు బృందం తిరిగినచోట శుభ్రం చేశారు. ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తలు చీపురులతో ఊడుస్తూ మీతో కడిగి శుభ్రం చేశారు. హరీష్ రావు కాల్ పెట్టడం వల్ల ఈ ప్రాంతం అపవిత్రమైందని వారు విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సంచార జాతులకు ప్రజాస్వామ్యంలో ప్రాధాన్యత లేదా

## – మందుల రవి



భువనగిరి, మేజర్‌న్యూస్ ః ప్రజాస్వామ్య భారతదేశంలో గత 77 సంవత్సరాలుగా సంచార జాతుల వారికి ఎలాంటి ప్రాధాన్యత లేదు అని మందుల రవి అన్నారు. ఈ సందర్భంగా మాటలాడుతు వీరిని కేవలం ఎంబిసి ఓటు బ్యాంక్‌గానే చూస్తున్నారని అన్నారు. ఇప్పటి వరకు దేశంలో గాని రాష్ట్రంలో గాని సంచార జాతుల వారికి ఒరిగినది ఏమి లేదూ అని అన్నారు.నేటికి వీరి జీవన శైలిలో ఎలాంటి మార్పులు రాలేదు అని అన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ రాష్ట్రం ఏర్పాడిన కూడ వీరికి నేటికి ఎలాంటి మార్పులేదు అని అన్నారు.కాని ప్రజా ప్రతినిధులకు వీరి ఒటు హక్కు మాత్రం కావాలి,కాని ఆర్థికంగ,రాజకీయంగా, సామాజికంగా, విద్య, ఆరోగ్య,ఉద్యోగ రంగాలలో వెనుకబడి ఉన్నారని తెల్పారు. అదివాసులు, కొయ్య జాతులు,పీడీత వర్గాలు, హరిజనుడు,గిరిజనలు,బడుగు బలహీన వర్గాలు వారికి రిజర్వేషనులు ఉన్నాయి కాని సంచార జాతుల వారికి మాత్రము ఎమి లేవు అని అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో చిన్న కులాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చినప్పుడే దేశం అభివృద్ధి పథంలో ఉంటుందని అన్నారు.వీరికి రేషన్‌కార్డుతో సని లేకుండ “ఆరు గ్యారంటి”పథకాలను వర్తించేయాలని కోరారు. సంచార జాతుల వారికి బిసి-ఎ నుండి కాకుండ ఎంబిసి నుంచే కుల దృవికణ పత్రాలు ఇవ్వాలని,రాత పరీక్షలు లేకుండ గురుకులంలో ప్రవేశం కల్పించాలని కోరారు.రానున్న ఎన్నికలలో గ్రామ పంచాయితిలలో 2 శాతం రిజర్వేషన్ కల్పించి,ఆర్థికంగా ఎదిగేందుకు రూ॥2 లక్షల ను పూర్తి సబ్సిడితో ఇవ్వాలని డిమాండ్ చేసారు.400 కోట్లతో సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి ఆ నిధులకు చట్టబద్దత కల్పించాలని అన్నారు.వీరికి ప్రతి జిల్లాలో సంక్షేమ భవనాలు ఏర్పాటు చేయాలని, సంచార జాతుల వారిని కులం పేరుతో దూశిస్తూ,బౌతిక దాడులు చేస్తున్న వారిపై ఎంబిసి యాక్ట్ అమలు చేయాలని కోరారు.ప్రభుత్వ 15 ఎకరాల భూమిని కేటాయించి అందులో వీరికి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని,ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని,3 ఎకరాల భూమిని కేటాయించాలని కోరారు.

# విద్యుత్ శాఖలో టిజి ఎస్పీడీసీఎల్ పరిధిలోని ఉద్యోగులకు పధోన్నతులు

భువనగిరి మేజర్‌న్యూస్ఃవిద్యుత్ శాఖలో టిజి ఎస్పీడీసీఎల్ పరిధిలోని ఉద్యోగులకు పధోన్నతులు కల్పిస్తు ఆదివారం సిఎండి ముష్రాప్ ఫరుకి ఉత్తర్వులను జారీ చేసారు.దీంతో విద్యుత్ సంస్థలో 2017 నుంచి ప్రమోషన్ల కోసం ఎదురుచూస్తున్న ఉద్యోగులకు ఆశలు ఫలించాయి.ఈ సందర్బంను పురష్కరించుకుని జిల్లా విద్యుత్ సూపరిండెంట్ ఇంజనీరు కార్యలయంలో విద్యుత్ అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క మరియు టీజీ ఎస్పీడీసీఎల్ సిఎండి ముష్రఫ్ ఫరూకి చిత్ర పటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమములో బాలచంద్రుడు,టి.వి.కే చారి,వాసు,మోతిరాం, శ్రీదేవి, స్వరూప,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గోన్నారు.



# ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతు రుణమాఫీ చేయాలి

## హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలం

## రైతు సమన్వయ సమితి మాజీ మండలకోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి



బీబీనగర్, మేజర్‌న్యూస్ః ఎలాంటి ఆంక్షలు లేకుండా ప్రతి రైతుకు 2లక్షల రుణమాఫీ చేయాలని రైతు సమన్వయ సమితి మాజీ మండలకోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాస్‌లు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు రైతులతో కలిసి మండలకేంద్రంలోని బైపాస్ రోడ్డులో ధర్నా నిర్వహించారు.అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా బొక్క జైపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు రైతులందరికీ రుణమాఫీ చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ఎందుకు షరతులు పెడుతుందో సమాదానం చెప్పాలని అన్నారు.అమలు చేయలేని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ కారణాలను వెతుకుతూ రైతులతో చెలగాటం ఆడుతుందని విమర్శించారు.ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాల పరిపాలన లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకాలంలో ఇచ్చిన హామీలన్నిటిని అమలు చేశామని,కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం బంగారు తెలంగాణగా రూపుదిద్దుకుంటున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలను ప్రవేశపెట్టి ప్రజలను మోసం చేసిందని అన్నారు.100 రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని 8నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు అమలు చేయలేదని అన్నారు.బీఆర్ఎస్ హాయంలో రైతాంగానికి పెద్దపీటవేసి రైతులను రాజును చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని తెలిపారు.ఆరుగాలం కష్టపడి దేశానికి అన్నంపెట్టె రైతులను మోసం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి తగదని ఇప్పటికైన ఎలాంటి కొర్రీలు,ఆంక్షలు లేకుండా 2లక్షల రుణమాఫీ వెంటనే చేయాలని డిమాండ్ చేశారు.లేనిఎడల బీఆర్ఎస్ పార్టీ రైతులతో కలిసి రాస్తారోకోలు,ధర్నాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి,పీఏసీఎస్ డైరెక్టర్ సంకూరి నాగరాజు, సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు మంచాల రవికుమార్,ఎంపీటీల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు గోరుకంటి బాలచందర్ గౌడ్, నాయకులు తంతరపల్లి అంజయ్య గౌడ్,సోము రమేష్,గుంటిపల్లి లక్ష్మీనారాయణ,వాటికి బస్వా రెడ్డి,కొంత లింగయ్య గౌడ్,పంజాల సతీష్ గౌడ్,శేఖర్ రెడ్డి,గోలి సంతోష్ రెడ్డి,అల్వా లింగా రెడ్డి,వగ్గు పాండు,బీఆర్ఎస్వీ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్,బయ్య కిషోర్ గౌడ్,టంగుటూరి గణేష్,దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ఉస్మాన్,మాధవ రెడ్డి,ఉప్పల శ్రీశైలం,పొట్టంగారి శివ,బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

# పలు వివాహ శుభకార్యాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

చింతపల్లి, మేజర్‌న్యూస్ : దేవరకొండ నియోజక వర్గంలో జరిగిన పలు వివాహ వేడుక మహోత్సవ కార్యక్రమాలకి ముఖ్య అతిథిగా హాజరై, నవ వధూవరులను ఆశీర్వదించి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏ.నాగభూషణం, మండల మాజీ ఎంపీపీ కొండూరు. భవాని పవన్ కుమార్, మాజీ సర్పంచ్ ముచ్చర్ల గిరి, గోవిందు గిరి, ఉప్పల మోహన్, ఆయా మండలాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, యువజన విభాగ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# ఆర్థిక సహాయం అందజేత

రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని ఇంద్రపాల్ నగరంలో గ్రామానికి చెందిన రాస అశోక్ ఇటీవల మృతి చెందారు. గురువారం అశోక్ దశదన కర్మ కార్యక్రమంలో అశోక్ చిన్ననాటి స్నేహితులు, 2000-2001 ఎస్.ఎస్.సీ బ్యాచ్, విద్యార్థులు స్నేహితులు అందరి సహకారంతో లక్ష రూపాయలను అశోక్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ మొత్తాని, అశోక్ బిడ్డల పేరున పోస్టాఫీస్ లో జమ చేశారు.